



నేటి దినపత్రిక
# సూర్య
అన్నమయ్య

www.suryaa.com

బుధవారం | 22 అక్టోబర్ 2025

పేజీలు 8




## ఉమ్మడి ఆస్తి రైస్‌మిల్‌ను
# అమ్మేశారు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదు
- ఆర్డీవో ఆదేశాలు రెవెన్యూ అధికారులు బేఖాతరు
- ఆవేదన వ్యక్తం చేసిన బాధితులు

**రాయచోటి, మేజర్ న్యూస్:** సంబేపల్లి మండలం సంబేపల్లి గ్రామం సర్వేనెంబర్ 48/2లో ఉమ్మడి ఆస్తి 20 సెంట్లు భూమిలో గల రైస్ మిల్ ను పాల ఏకర కార్పొరేషన్ చైర్మన్ కందూరి నాగేశ్వర్ నాయుడు అమ్మేశారు అంటూ వాళ్ళ అన్న కందూరి రామచంద్ర నాయుడు వారి కుమారుడు కందూరి ఉమామహేశ్వర ఆవేదన వ్యక్తంచేశారు. మంగళ వారం రాయచోటిలో విలేకరులతో మాట్లాడుతూ 1989లో గురుమూర్తి నాగేశ్వర నాయుడు సిద్ధం రాజు వద్ద 20 సెంట్లు భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపారు . ఉమ్మడి ఆస్తి 20 సెంట్లలో మిగతా 2లో




# సరస్వతీ విద్యామందిర్‌కు
## అన్నివిధాలుగా సహకారం అందిస్తా
### నా వంతు

-అదనపు గదులను ప్రారంభించిన అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్, రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

-అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ నాయుడు గారిని దుస్సాలువ కప్పి సన్మానించిన చమర్తి

**రాజంపేట,మేజర్ న్యూస్:** సరస్వతి విద్యా మందిర్ కు ఎటువంటి సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. మంగళవారం రాజంపేట నియోజకవర్గం రాజంపేట టౌన్ శ్రీ సరస్వతి విద్యా మందిర్ స్కూలు నందు ఆనాడు స్కూల్ యజమాన్యం కోరిక మేరకు అప్పట్లో రాజ్యసభ నిధుల కింద 20 లక్షల రూపాయల నిధులు శాంక్షన్ చేయగా నేడు ఆ గదులను నూతన ప్రారంభోత్సవానికి అనకాపల్లి బిజెపి ఎంపీ సీఎం రమేష్ నాయుడు, రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ రాజంపేట సరస్వతి విద్యా మందిర్ కు ఎటువంటి సహకారం కావాలన్నా అందించేందుకు సిద్ధమని, ఎంపీ నిధులతో మిగతా 2లో



## శివనామస్మరణలతో
# శివ క్షేత్రాలు

- ◆ మొదలైన కార్తీక మాసం ◆అడవి తల్లి నడుమ జలపాతాల
- ◆ కొండల కింద వెలసిన గుండాల కోనకర్కాటేశ్వరుడు
- ◆ పక్షుల కిలకిల రాగాలు అడవి తల్లి చల్లటి గాలులు
- ◆ కాలినడకన స్వామి వారి దర్శనం

**చిట్వేలి,మేజర్ న్యూస్:** కార్తీక మాసం అంటే తెలుగుసంస్కృతిలో ఎంత పవిత్రమైన పుణ్యమైన నెలగా భావించబడుతుంది. ఈ మాసం హిందువులైన కాలమాసం ప్రకారం ఎనిమిదోవ నెల మరియు శరదృతువులో రెండవ నెల ఈ నెలలోపు పున్నమి నాడు చంద్రుడు కృత్తిక నక్షత్రం మిగతా 2లో

## వామ్మో.. మహిళలనే ముంచేస్తున్న
# మాయలేడి



- సంఘమిత్ర ముసుగులో రూ.39 లక్షలు స్వాహా

- స్త్రీనిధి డబ్బు కాజేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధిత మహిళలు..

**మదనపల్లె టౌన్ మేజర్ న్యూస్ :** ఆమె సాటి మహిళల కష్టార్జితాన్ని స్వాహా చేసి కాజేసిన ఓ మాయలేడి. 32 మహిళా సంఘాల గ్రూపులకు ఆ మాయ లేడిదే సారాజ్యం(ప్రతినిది). సంఘమిత్ర ముసుగులో 32 గ్రూపుల్లో ఉన్న 320 మంది మహిళలను బురిడీ కొట్టించి, ఎవరికి తెలియకుండా వారి పేరు మీదనే రూ.39 లక్షలు స్త్రీనిధి నిధులు కాజేసి స్వాహా చేసింది. బ్యాంకర్లు గ్రూపుల్లో ఉన్న మహిళ సభ్యులకు నోటీసులు ఇవ్వడంతో బెంబేలెత్తిన మహిళలు ఏమి జరిగిందో తెలుసుకోలేక లబో దిబో మంటూ మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్ కు పరుగులు పెట్టి తమకు న్యాయం చేయాలని అర్థిస్తున్నారు. ఈ ఉదంతం మంగళవారం మదనపల్లె మండలంలో వెలుగుచూసి, తీవ్రకలకలం రేపింది. బాధితులు పోలీసులకిచ్చిన ఫిర్యాదు మేరకు.. మదనపల్లె మండలం, సిటిఎం పంచాయతీ రేగంటివారిపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం మిగతా 2లో

-స్త్రీనిధి స్వాహా చేసిన మాయలేడిని విచారిస్తున్న మదనపల్లె తాలూకా పోలీసులు...



## ఉమ్మడి ఆస్తి రైస్ మిల్ అమ్మేశారు

**(మొదటి పేజీ తరువాయి)**10 సెంట్ల భూమిని గురుమూర్తి వద్ద నుండి రామచంద్ర నాయుడు 1992లో కొనుగోలు చేసినట్లు తెలిపారు ఉమ్మడి ఆస్తిలో అన్నదమ్ముల ఇరువురం రైస్ మిల్ ఏర్పాటు చేసుకున్నాం అందులో వచ్చే ఆదాయాన్ని చెరిసగం పంచుకునే వాళ్ళమని తెలిపారు ఉద్యోగరీత్యా నేను బయట ఉండడంతో ఆ ఆస్తి బాగోగులు మా తమ్ముడు చూసుకునే వారన్నారు . ఆరు సంవత్సరాల క్రితం లావాదేవీల విషయంలో తేడా రావడంతో ఇద్దరి మధ్య తగదా ఏర్పడినట్టు తెలిపారు. ఈ రైస్ మిల్లు, భూమి విషయమై రాయచోటి కోర్టులో దావా వేశామని కోర్టులో నడుస్తున్నట్లు తెలిపారు. నాగేశ్వర్ నాయుడు 20 సెంట్లు పూర్తి ఆస్తిని తన పేరు మీద పాస్ పుస్తకం చేయించుకుని 10 సెంట్లు వాళ్ల భార్య పేరు మీద రిజిస్టర్ చేయించినట్లు తెలిపారు నాకు చెందిన 10 సెంట్లు భూమి అందులోని రైస్ మిల్ చూపిస్తూ మా కోడలు పేరుమీద 2020లో రిజిస్టర్ చేయించామన్నారు. పాస్ పుస్తకం విషయమై ఆర్డీఓ కోర్టులో దావా వేయగా పాస్ పుస్తకం క్యాన్సల్ చేయాలని సంబేపల్లి రెవిన్యూ అధికారులకు ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారన్నారు. రైస్ మిల్ వ్యవహారం కోర్టులో నడుస్తున్నప్పటికీ అక్టోబర్ 18 వ తేదీ గుట్టు చప్పుడు కాకుండా అందులో ఉన్న రైస్ మిల్ మోటార్లు, సామాన్లు మొత్తం అమ్మేసినట్లు తెలిపారు .దాని విలువ దాదాపు 50 లక్షల రూపాయలు ఉంటుందన్నారు ఈ విషయం సంబేపల్లి ఎస్సై కి ఫిర్యాదు చేశామన్నారు. కానీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. తనకున్న రాజకీయ పలుకుబడితో రెవెన్యూ అధికారులను పోలీసులను మేనేజ్ చేస్తూ మాకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలుగజేసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. సొంత అన్న అయిన నాకే మా తమ్ముడు నాగేశ్వర నాయుడు అన్యాయం చేశారంటే ఇక పాల ఏకరి కులస్తులకు ఏమాత్రం న్యాయం చేస్తారో దీనిని బట్టి అర్థం అవుతుంది అన్నారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు తెలిపారు.

## శివనామస్మరణలతో శైవ క్షేత్రాలు



**(మొదటి పేజీ తరువాయి)** సమీపంలో ఉండడం వలన దీనికి కార్తీకమాసమని పేరు వచ్చింది. విశేషంగా నెలపొడుపున కార్తీకమాసం పూర్తయ్యేంతవరకు శివాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగుతాయి. చిట్వేలి మండల పరిధిలోని పెద్దూరు గ్రామం నుండి 7 కిలోమీటర్ల లోపల వెలసిన కర్మాటేశ్వర స్వామి, దర్శన భాగ్యం భక్తులకు ఓ అపురూప అనుభూతిగా భావిస్తారు. గత సంవత్సరం నుండి గుండాలకోనకు వెళ్లేందుకు ట్రాక్టర్లలో, కొందరు భక్తులు నడిచి వెళ్లేవారు. ప్రస్తుతం వాహనాలు వెళ్లే విధంగా అటవీ తల్లి నడుమ దారి ఏర్పడడంతో భక్తులకు సౌకర్యంగా ఏర్పడింది. ఎంద్రకాయ రూపంలో పరమ శివుడు భక్తులకు దర్శనం ఇచ్చే మహాభాగ్యాన్ని అక్కడ సంతరించుకుంది. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు కొండ కోనల నుండి జాలువారుతున్న జలపాతాలు. కిలకిల కోయిల రాగాలు అడవి తల్లి చల్లటి గాలి అక్కడి సొంతం. అది ప్రత్యేకంగా ఆలయానికి వెళ్ళేందుకు కార్తీక మాసం అణువుగా ఉంటుందని భక్తుల నమ్మకం. కార్తీక మాసం విశేషంగా శివుడికి మరియు విష్ణువుకు అత్యంతమైన దిగా ఈ నెలలో ప్రత్యేక స్నానాలు ఆలయ దర్శనాలు పూజలు జపాలు, ఉపవాసన వ్రతాలు దీపారాధనలు ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద వనభోజనాలు చేయడం ద్వారా జన్మజన్మల పాపాలు శుభ్రపడి అఖిల పుణ్యాలు లభిస్తాయని నమ్మకం. మాసంలో పూర్వకాలంలో శాస్త్రాలలో పురాణాలలో కార్తీకమాసానికి సమానమైన మాసం లేదు శ్రీమహావిష్ణువుకు సమానమైన దేవుడు లేడు మరియు వేదముతో సమానమైన శాస్త్రము లేదు అని పేర్కొనబడిన విషయం అతి ముఖ్యంగా ఈ నెలలో చేసిన వ్రతాలు మనకు మోక్షాన్ని కలిగించే మార్గం భావింపబడతాయని చరిత్ర చెబుతుంది. శివుడు, విష్ణు, తులసి మొక్కను పూజించడం సాయంత్రం వేళ దీపాలను వెలిగించడం నిరాహార వంటి నియమాలను అనుసరించడం ద్వారా పవిత్రత్వనం పెంపొందుతుంది ఈ విధంగా కార్తీక మాసం మనస్సు ఆత్మ శుద్ధి కలిగించి ధార్మిక రీతిలో జీవించడానికి అత్యంత పవిత్రమైన సమయమని భావిస్తారు. హిందువులకు ఈ మాసం ఎంతో పవిత్ర మాసంగా భావించి శివాలయాల దర్శనం విష్ణు ఆలయాల దర్శనం విశేషంగా ఈ మాసం పొడవున బ్రహ్మ స్నానం ఆచరించి తెల్లవారుజామున నుండి పూజారి కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్షేత్రాల దర్శనం ప్రతి మనిషికి ఎంతో ఆనందాన్ని కలగజేస్తుంది. అంత పవిత్రమైన మాసం రావడంతో నేటినుండి నెలరోజుల పాటు శివాలయ విష్ణు ఆలయాల దర్శనార్థమై ప్రజలు బయలుదేరుతారు. నెలరోజులపాటు చిట్వేలి మండలంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, ఆలయంలో మూల రోడ్డు శ్రీరాముల తాత, శివాలయంలో ఉండాలకోనలో ఇప్పటికే కార్తీకమాసానికి భక్తులు రాక గమనించిన ఆయా ఆలయాల నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సంబంధిత నిర్వాహకులు తెలియజేస్తున్నారు.



## అమ్మో మహిళలనే ముంచేస్తున్న మాయలేడి..

**(మొదటి పేజీ తరువాయి)**భార్య స్వాతి సంఘమిత్రగా విధులు నిర్వహిస్తోంది. ఈమె పరిధిలో 32 గ్రూపులకు చెందిన 320 మంది మహిళలు ఉన్నారు. ఈమె గత కొంత కాలంగా సభ్యులకు తెలియ కుండా వారి పేరు మీదనే స్త్రీ నిధి డబ్బులు డ్రా చేసుకుంది. సుమారు రూ.39 లక్షలు సభ్యుల పేరు మీద బ్యాంకులో చెక్కులు వేసి డబ్బులు డ్రా చేసుకొని కాజేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. బ్యాంకులకు ఈ మొత్తం రికవరీ కాకపోవడంతో గత కొంత కాలంగా ఈ 32 గ్రూపుల్లోని సభ్యులకు నోటీసులు పంపారు. దీంతో ఏమి జరిగిందో ఏమో తెలియని సభ్యురాల్లు తెలిసిన వారిని ఆరా తీయగా స్త్రీనిధి నుంచి మీరు ఇంత మొత్తంలో డబ్బులు తీసుకున్నారని, తిరిగి చెల్లించక పోవడంతో నోటీసులు వచ్చాయని వారు వివరంగా చెప్పారు. దీంతో ఖంగు తిన్న సభ్యులు పరుగు పరుగున పోలీస్ స్టేషన్ కు వెళ్లి పోలీసులను ఆశ్రయించారు.

సంఘమిత్ర స్వాతి తమ పేరు మీద స్త్రీనిధి డబ్బులు డ్రా చేసి రూ. 39 లక్షలు కాజేసిందని, బ్యాంకర్లు తమకు నోటీసులు పంపారని లబోదిబోమన్నారు. దీంతో స్పందించిన తాలూకా ఎస్సై చంద్రమోహన్ సంఘమిత్ర స్వాతిని స్టేషన్ కు పిలిపించారు. ఏమి జరిగిందని ఆరా తీశారు. వివరాలను సీఐ కళా వెంకటరమణ కు నివేదించారు. దీంతో సిఐ దర్యాప్తు ప్రారంభించారు. బాధ్యతగా పని చేయాల్సిన సంఘమిత్ర గ్రూపు సభ్యులను బురిడీ కొట్టించి వారి పేరు మీద రూ.39 లక్షలు శ్రీనిధి డబ్బులు కాజేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు పారదర్శకంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



## సరస్వతి విద్యా మందిర్‌కు అన్ని విధాలుగా నా వంతు సహకారం అందిస్తా



**(మొదటి పేజీ తరువాయి)** పాఠశాలలో నూతన గదులు నిర్మించడం చాలా శుభ పరిణామం అని, అన్ని ప్రాంతాలకు తనకు వచ్చిన నిధులు కేటాయించడం సీఎం రమేష్ యొక్క గొప్పతనం అని, ఇలాంటి నాయకులను ఘనంగా సన్మానించుకోవడం మన బాధ్యతని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నా గోతు రమేష్ నాయుడు, పలువురు కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితుల భూములను ఆక్రమించిన వారిపై తక్షణమే కేసులు పెట్టాలి

**- కోడూరు మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఆందోళన కార్యక్రమం చేపట్టి కార్యాలయాన్ని ముట్టడించి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షులు పండు గోల మణి కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు చింతలపూరి నాగమ్మ హాజరైన సందర్భంగా పండు గోల మణి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ కోడూరు మండలంలో మైసూర్ వారి పల్లి గ్రామపంచాయతీ రెవెన్యూ సర్వే నెంబర్ 2085 లో 3 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ భూమి ఉన్నప్పటికీ మైసూర్ వారి పల్లి అరుంధతి వాడకు చెందిన మినుగు యానాదమ్మ భర్త జయరామయ్య వీళ్ళు గత 15 సంవత్సరముల నుండి రెండు ఎకరాలు భూమి నిరుపేద అయినటువంటి వారు అనుభవంలో ఉండగా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదివారం. దీపావళి సెలవులు సమయంలో అదును చూసుకొని రాత్రిపూట రైల్వేకోడూరుకి సంబంధించి కొంతమంది నాయకులు ఆధ్వర్యంలో ఆయన అనుచరులు రాత్రికి రాత్రి పోళ్ళు నాటి ముళ్ల తంతి పెన్షన్ తీసి దళితుల భూమి ఒక ఎకరా ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు పూర్తిగా మూడు ఎకరాలు భూమిని కబ్జా చేస్తూ ఉన్న రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించుతున్నారని అన్నారు. ఇప్పటికైనా దళితులు భూములు దళితులు ఇచ్చి అక్కడ మిగిలిన భూమిని చుట్టుపక్కల ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేదైనటువంటి వారికి ఇంటి స్థలాలకు కేటాయించాలని తాసిల్దార్నికోరగా వారు అప్లై చేసుకోండని పేదవారికి ఇంటి పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చి అదేవిధంగా దళితుల భూములను కబ్జా చేసిన వారి పైన వెంటనే విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొని వారిపై కేసులు కడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ నాయకులు వెంకటరమణ. కటారి గోపాల్ బాధితులు దాదాపు 50 మందికి పైగా ఈ పోరాట కార్యక్రమంలో పాల్గొన్నారు.






## అందరూ ఆనందంగా దీపావళి జరుపుకోవాలి

**-వినాయక హోటల్ కార్మికులకు బట్టలు టపాసులు నగదు అందించిన యజమాని గిరి**



**చిట్వేలు,మేజర్ న్యూస్:** అందరి ఇంట్లో ఆనందం వెళ్ళు విరివియాలని చీకటి నుంచి వెలుగులోకి ప్రతి కుటుంబం వెలగాలని ఆకాంక్షించే విధానాన్నే కాక దాన్ని పాటించే పద్ధతిలో దీపావళి పండుగ సందర్భంగా చిట్వేలి లోని ఈ వినాయక హోటల్ యజమాని గిరి, తన దగ్గర పని చేస్తున్న కార్మికులకు బట్టలు, టపాసులు, నగదు, బహుమతిగా ఇచ్చి తన దగ్గర పనిచేస్తున్న కార్మికులు తనకు దైవంతో సమానమని దీపావళి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని వినాయక హోటల్ యజమానిగిరి, తెలియజేశారు. కార్మికులు అందరూ హోటల్లో పని చేస్తున్నందుకు కుటుంబ సభ్యుల భావించి మా యజమాని మా కుటుంబాలలో ఆనందాన్ని నింపేందుకు ఆయన వంతు సహకారం అందించినందుకు యజమానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వం డిఎ ప్రకటించడం హర్షణీయం,,

**-పీలేరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పరం చంద్రయ్య.**

**పీలేరు, మేజర్ న్యూస్ :** దీపావళి సందర్భంగా ప్రభుత్వం డిఎ,ప్రకటించడం అనేటువంటిది



ఉద్యోగస్తులు అందరూ హర్షించదగ్గ విషయమని పీలేరు ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు కప్పరం చంద్రయ్య అన్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగస్తుల దగ్గర వైన్ షాపుల దగ్గర డ్యూటీ చేయించడం,బాత్రూంల ఫోటోలు తీయించి అప్లోడ్ చేయించడం,యాప్ల భారం పెట్టి ఉద్యోగస్తుల మనోభావాలు దెబ్బతీశారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగస్తుల పట్ల సానుకూల దృక్పథంతో వారికి దగ్గ గౌరవం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగస్తులకు డిఏ, ప్రశృతి సెలవులు, ఏపిఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ ప్రమోషన్స్, పోలీస్ ఎర్నెడ్ లీవ్స్ విషయాల పట్ల ఉద్యోగస్తులు ఏ విధంగా గౌరవించిందో అది కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తుల పట్ల ఉన్న గౌరవాన్ని బాధ్యతను తెలియజేసింది అని అన్నారు.

## చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఘనంగా దీపావళి వేడుకలు

**- చిన్నారులకు టపాసులకు వితరణ చేసిన దాతలు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని దేవతా నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో 90 మంది చిన్నారులకు మరియు పదిమంది వృద్ధులకు చెశ్విక పోతిరెడ్డి కుటుంబ సభ్యులు మరియు లక్షిత్ ఆదిత్య రెడ్డి నంగా కుటుంబ సభ్యులు దాదాపు రూ.20 వేలు విలువ చేసే టపాకాయల వితరణతో దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలోనే ఈ సంవత్సరం కూడా జశ్విక పోతిరెడ్డి లక్షిత్ ఆదిత్య రెడ్డి కుటుంబ సభ్యులు పటాకాయలతోపాటు అన్నదాన వితరణలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉంది.ఈ సందర్భంగా సంస్థకు సహాయ, సహకారాలు అందిస్తున్నటువంటి ప్రతి ఒక్క విధాత లాంటి దాతలకు చైతన్య సంస్థ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలతోపాటు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.




## ప్రజలకు ప్రమాదకరంగా రోడ్డు ప్రక్కన మారిన ఎండిన వృక్షం

**-పైన కరెంటు తీగలు ఒకవైపు వర్షం ప్రమాదం అంచున ప్రజలు**

**-ఆర్ అండ్ బి అధికారులారా ఈ చెట్టును తొలగించండి ప్రజల మొర**



**చిట్వేలి మేజర్ న్యూస్:** చిట్వేలి నుండి రాపూరు కోడూరు కు వెళ్లే ప్రధాన రహదారి టీవీఎస్ షోరూం ఎదురుగా ఎండిపోయిన ఓ వృక్షం సంవత్సరాలనుండి అలాగే దర్శనమిస్తుంది ఆ వృక్షంపై కరెంటు తీగలు పొరపాటున ఏదైనా జరగరాని జరిగి ఆ ఎండిపోయిన వృక్షం నేల కొరికితే ప్రమాదాన్ని ఊహించడానికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ ప్రాంతంలో వెళ్లాలన్న ఆ చెట్టు వైపు చూస్తూ వెళు తున్నారు. దానికి కారణం వర్షాకాలం వచ్చింది వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. భూమి మెత్తగా మారి ఎక్కడ చెట్టు కింద పడిపోతుందో కరెంటు తీగలు ఎక్కడ తెగుతాయో అన్న భయాందోళనలతో బిక్కుబిక్కుమంటూ అదే చెట్టు కింద చిన్న వ్యాపారాలు చేసుకునేవారు. అదే రోడ్డున నడిచి వెళ్లేవారు. అదే రోడ్డుపై వాహనాలు సైతం ఆ చెట్టు వైపు చూడని వారే ఉండాలని ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికి పలుమార్లు ఏ అధికారికి చెప్పినా ఎవరూ ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రమాదం జరిగినప్పుడు వచ్చే అధికారులు ప్రమాదాలు జరగకుండా అరికట్టాల్సిన బాధ్యత ఆ అధికారులకు లేదా అని ప్రజలు ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మండలంలో వర్షం కురుస్తూ దానికి తోడు భారీగా ఈదురు గాలులు తోలాయ్ అంటే ప్రమాదం కచ్చితంగా పొంచి ఉందన్న మాటలు ప్రజల నోట టూటల వినపడుతున్నాయి. ప్రమాదం జరిగిన తర్వాత సంబంధిత అధికారులు ఎవరికి ఏం సమాధానం చెప్తారు కాస్త ఆలోచించాలని కూడా ప్రజలు హితవు పలుకుతున్నారు. రెండు గంటలు పెట్రోల్ రంపం మిషన్లతో పని చేస్తే ఆ చెట్టు అక్కడ లేకుండా పోతుంది దాన్ని చేయించడానికి కూడా ఆ అధికారులు రాకుండా పోతే రోడ్డుమీద వెళ్లే ప్రయాణికులకు ప్రజలకు భద్రత ఎవరు కల్పిస్తారని ఆ ప్రాంతంలోనే వశిస్తున్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వర్షాలు భారీగా పడకముందే ప్రమాదం జరగకముందే ఆ ఎండిపోయిన చెట్టును తొలగించి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని సంబంధిత ఉన్నత స్థాయి అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

## సరస్వతీ విద్యా మందిరం భవనాన్ని ప్రారంభించిన సీఎం రమేష్



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట పట్టణం జవిలి వీధిలోని సరస్వతి విద్యా మందిరం లో నూతనంగా నిర్మించిన భవనాన్ని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ మంగళవారం ప్రారంభించారు. తర్వాత అక్కడి భవనంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం రమేష్ తన ఎంపీ నిధులలో రాజంపేట సరస్వతి విద్యా మందిరం భవనానికి 20 లక్షలు రూపాయలు మంజూరు చేశారు. ఆ నిధులతో నిర్మించిన భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, టిడిపి సీనియర్ నాయకులు ఎద్దుల సుబ్బరాయుడు, సరస్వతి విద్యా మందిరం అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, కాకర్ల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## తమలపాకులు మాల తులసి మాలతో స్వామికి అలంకరణ



**చిట్వేలి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని భువనేశ్వరి శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో అమ్మవారి ఆలయం ప్రాంగణంలో వెలసిన ఆంజనేయస్వామి, మంగళవారం, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మ, ఆంజనేయ స్వామికి తమలపాకులు మాల తులసి మాల పూలమాలలతో స్వామిని అలంకరించారు. ముందుగా తమలపాకులతో తులసి ఆకులతో స్వామి వారికి అభిషేకించారు. ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఉదయాన్నే అమావాస్య ఘడియలు ఉండడంతో ఆంజనేయ స్వామి, నీ అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగాన్ని ఏర్పాటు చేశారు.

## బస్సు కారు డీకొని నలుగురు సాఫ్ట్‌వేర్‌లకు గాయాలు

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** కారు,ఆర్టీసి బస్సు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో నలుగురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మంగళవారం పెద్దమండ్యం మండలం లో జరిగింది. ఎస్ఐ కథనం మేరకు..గాలివీడు మండలం, ప్యారంపల్లికి చెందిన జగదీష్ (30), సాయి చరణ్(26), గాలివీడుకు చెందిన పుల్లారెడ్డి, స్రవంతి లు బెంగుళూరు లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు గా పనిచేస్తున్నారు. దీపావళి పండుగకు స్వగ్రామాలకు వెళ్లి కుటుంబ సభ్యులతో గడిపారు. తిరిగి విధులకు వెళ్లేందుకు గాలివీడు నుంచి వేకువజామునే కారులో బెంగుళూరు కు బయలు దేరారు. మార్గ మధ్యంలోని పెద్దమండ్యం మండలం, కలిచర్ల వద్ద ఎదురుగా ఆర్టీసీ బస్సు రావడంతో ఎదురెదురుగా కారు, బస్సు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో నలుగురు సాఫ్ట్‌వేర్ లు కారులో ఇరుక్కుపోయారు. బస్సులో మదనపల్లి నుండి లక్కిరెడ్డిపల్లికి విధులకు వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ ఉండడంతో ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి స్థానికుల సాయంతో గడ్డపారలు ఉపయోగించి కారులోని బాధితులను బయటకు లాగి 108లో చికిత్స నిమిత్తం మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడ్డ బాధితులకు జిల్లా ఆస్పత్రిలో మెరుగైన చికిత్సలు అందించారు. గాయపడిన పుల్లారెడ్డి, జగదీశ్, స్రవంతి, సాయి చరణ్ ల పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్లు తిరుపతికి రిఫర్ చేశారు. పెద్దమండ్యం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



సూర్య www.suryaa.com



## టిడిపి మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుని కలిసిన కూటమి నేతలు

- బెంగళూరులో స్వాగతం పలికిన కే.అమరనాథ్,రాయల్ గణి





మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి నేత కే.అమరనాథ్,ఉమ్మడి చిత్తూరు జిల్లాల జనసేన నాయకులు రాయల్ గణిలు మర్యాదపూర్వకంగా కలిశారు.ఓ శుభకార్యానికి హాజరయ్యేందుకు ప్రత్తిపాటి పుల్లారావు బెంగళూరు నగరం,దేవనహళ్లి విమానాశ్రయానికి విచ్చేశారు.ఈ నేపథ్యంలో ఆయనకు అమరనాథ్,రాయల్ గణిలు ఘన స్వాగతం పలికారు.ఎయిర్పోర్టుకు సమీపంలో ఉన్న తాజ్ హోటల్లో బసచేశారు.ఈ సందర్భంగా అమరనాథతో తంబళ్లపల్లి నియోజకవర్గ రాజకీయాలపైన పుల్లారావు చర్చించారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతంపైన మాట్లాడుకున్నారు.త్వరలోనే నియోజకవర్గంలో టిడిపి కోసం బాగా కష్టపడిన నాయకులకు నామినేటెడ్ పదవులు నియమించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి తిరిగి పూర్వవైభవం తీసుకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం అమరనాథ్,రాయల్ గణి మాట్లాడుతూ టిడిపి మాజీ మంత్రి ప్రతిపాటి పుల్లారావు మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారని,రాజకీయంగా ఆయనకు ఎంతో అనుభవం ఉందన్నారు.ఆయన సూచనలు,సలహాలు తమకు ఎంతో దోహదపడతాయన్నారు.అనంతరం ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి కర్ణాటక రాష్ట్ర మంత్రి కుటుంబీకుల వివాహ కార్యక్రమానికి వారు హాజరయ్యారు.

## మూడు రోజులపాటు భారీ వర్షాలు

-పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



రాజంపేట, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు రాజంపేట పురపాలక సంఘ పరిధిలో తేదీ 21-10-2025 నుండి 23-10-2025 వరకు మూడు రోజులపాటు భారీ వర్షం పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు ఆయన మాట్లాడుతూ. భారీ వర్షాలు లేదా ఆకస్మిక వరదల వలన ప్రజలకు ఏవైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో, వెంటనే పురపాలక సంఘం కంట్రోల్ రూమ్ నంబర్ 08565-240336 కు కాల్ చేసి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత కోసం అవసరమైన అన్ని సహాయ చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని కమిషనర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో టిడిపి కార్యకర్త కుమారుడు తేజ మృతి

- తెదేపా జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పి.సురేంద్ర యాదవ్ నివాళి

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం, చింతయ్య కోటకు చెందిన తెలుగుదేశం కార్యకర్త రవి కుమారుడు తేజ మంగళవారం మదనపల్లి పట్టణం బైపాస్ రోడ్డు నిమ్మనపల్లి క్రాస్ నందు జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో మృతి చెందాడు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు,తంబళ్లపల్లి నియోజకవర్గం కీలక నాయకులు పి.సురేంద్ర యాదవ్ తేజ మృతికి సంతాపం తెలిపారు.చిన్నవయసులో రోడ్డు ప్రమాదంలో తేజ మృతి చెందడం బాధాకరమన్నారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.రవి కుటుంబానికి తెలుగుదేశం పార్టీతోపాటు తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.



## భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

- 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నా కరపత్రాల ఆవిష్కరణ



మదనపల్లె,మేజర్ న్యూస్ : రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని,కూటమి ప్రభుత్వం నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని ఈనెల 28న అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా విజయవంతం చేద్దామని,భవన నిర్మాణ కార్మిక సంఘం అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎస్.సలీం బాషా పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె టమోటా మార్కెట్ యార్డు వద్ద వద్ద ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ,పడాల రమణ ఆహ్వానితులుగా పాల్గొంటారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని,సంక్షేమ బోర్డులో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సొంత నిధులు కోటి రూపాయలు జమ చేస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు.గత ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డులో జమచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40వేల పెండింగ్లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేయాలని కోరారు.భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద కార్మికులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి,మురళి,వెంకటరమణ,చిన్నప్ప, బాబు,రఫీ,శంకర,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డికి ఘనసన్మానం

బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గం,బి.కొత్తకోట మండలం రూరల్ బూత్ కమిటీ అధ్యక్షుడిగా అలుగూరి సతీష్ కుమార్ రాయల్ ఇటీవల నియమితులయ్యారు.ఈ నేపథ్యంలో మంగళవారం వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలతోపాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.తన నియామకానికి సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ రాయల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సారధ్యంలో బి.కొత్తకోట మండలంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని,కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి తీసుకెళ్తామన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.అనంతరం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన ప్రతిఫలం ఉంటుందన్నారు.ఇప్పటినుండి పార్టీ పార్టీ పటిష్టతపై దృష్టి సారించి నియోజకవర్గంలో మరింత పటిష్టంగా తయారయ్యేందుకు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు.2029లో జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.



## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం : ఎంఈఓ ఈశ్వరయ్య

చిట్వేలి, మేజర్ న్యూస్: మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్న నినాదంతో వర్షాలు పడుతున్నాయి మొక్కలను విస్తారంగా నాటుదాం మన పరిసర ప్రాంతాలను కాలుష్య కోరల నుండి మనలను మనం కాపాడుకుందాం అనే నినాదంతో చిట్వేలికి చెందిన సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్, సామాజిక కార్యకర్తలతో కలిసి ఎంఈఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం, చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి చెట్లు నాటేందుకు అనువైన వాతావరణం నెలకొందని మొక్కలు నాటే బాధ్యత మన అందరిదీ అని గుర్తు చేశారు. చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ చెట్లు నాటే కార్యక్రమానికి ఎంతగానో కృషి చేస్తుందని గాడి ఇంతియాజ్ అహ్మద్, తెలియచేశారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మొక్కలు నాటకానికి అనువైన కాలం వచ్చిందని ఇలాంటి కాలంలో చెట్లు నాటడం వల్ల నాటిన చెట్టు చనిపోకుండా కాపాడుకోవచ్చు అన్నారు. చెట్లు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని కాలుష్య కోరల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ఆరోగ్యకరమైన గాలి నిచ్చేది ఒక చెట్టు మాత్రమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్ భాష, అఫాక్ మౌలానా, సి ఆర్ పి చంద్ర, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## భద్రకాళి ఆలయంలో అమావాస్య పూజలు

-భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

చిట్వేలి, మేజర్ న్యూస్: చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి, కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, ఆలయంలో భద్రకాళి, అమ్మవారికి అమావాస్య పూజలు ప్రత్యేకంగా నిర్వహించారు. అమ్మలు గన్న అమ్మ భద్రకాళి అమ్మ, రక్షమాం రక్షమాం అంటూ అమ్మవారి ఎదుట జరిగే హోమాలు కైకర్యాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజలను తిలకించారు. మహిళలు స్వయంగా కుంకుమార్చన నిర్వహించారు. అత్యంత శక్తివంతమైన అమ్మవారి ఎదుట హోమాలు నిర్వహిస్తున్న సమయంలో అమ్మవారి దర్శనం వలన సకటాలు తొలగి మంచి చేకూరుతుందన్న భక్తుల నమ్మకం పూజా విశేషంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భద్రకాళి ఉత్సవ మూర్తిని అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు.



# మిట్స్‌లో ఏఐ పరిణామం,డిజిటల్ సాంకేతిక పరివర్తనపై అతిథి ఉపన్యాసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్,డీమ్డ్ టు బీ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగం వారు ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ చాప్టర్ వారి ఆధ్వర్యంలో ఐఈఈఈ డే-2025 వేడుకల్లో భాగంగా "కృత్రిమ మేధస్సు (ఏఐ) పరిణామం మరియు డిజిటల్ సాంకేతిక పరివర్తన" అనే అంశంపై మంగళవారం అతిథి ఉపన్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా థాయిలాండులోని చియాంగ్ మై యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసరుగా పని చేస్తున్న డాక్టర్ అర్.శివశంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా కొత్త అవకాశాలు సృష్టించ బడుతున్నాయని, భవిష్యత్తు ఉద్యోగాలు మరియు నైపుణ్యాల రూపురేఖలు ఈ సాంకేతికతలపై ఆధారపడతాయని పేర్కొన్నారు.కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతలు ప్రపంచాన్ని ఎలా మారు స్తున్నాయోవివరించారు.పరిశ్రమలు,విద్యా రంగం, ఆరోగ్య,రవాణా,ఆర్థిక వ్యవస్థలలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు.ఈ సందర్భంగా గ్లోబల్ నెట్‌వర్క్ ద్వారా విద్యార్థుల్లో పరిశోధన,ఆవిష్కరణ మరియు సాంకేతిక అవగాహన పెంపొందిం చడంలో ఐఈఈఈ సంస్థ చేస్తున్న కృషిని వివరిం చారు.విద్యార్థులను ఏఐ,డేటా సైన్స్, రోబోటిక్స్ వంటి రంగాలలో కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయాలని ప్రోత్సహిం చారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఆర్.కల్పనా, కో-ఆర్డినేటర్ డాక్టర్ కే.చొక్కనాథన్,కో-కోఆర్డినేటర్ కే.మొహ మ్మద్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించాలి

డాక్టర్ బైరి నరేష్ ప్రముఖ సంఘసంస్కర్త



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** రాయలసీమ పర్యటనలో భాగంగా అన్నమయ్య జిల్లా పుల్లంపేట లోని శ్రీ ప్రత్యూష హై స్కూల్ ను మంగళవారం డా. బైరి నరేష్ సందర్శించడం జరిగింది.గత వారం రోజులుగా రాయలసీమ లోని 8 జిల్లాలలో ఆయన పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా పుల్లంపేట వచ్చారు. శ్రీ ప్రత్యూష హై స్కూల్ ఉపాధ్యాయులతో విద్యార్థులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా డా. బైరి నరేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలను విడిచిపెట్టాలని కోరారు. సమాజాభివృద్ధికి మూఢనమ్మకాలు ఆటంకం అన్నారు.విజ్ఞానంతోనే వాటిని అంతం చేయాలి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైకాలజీ మెళకువలను వివరించారు.ఈ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకురాలు జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత టీచర్, సంగం నాయకురాలు దమ్ము పద్మమ్మ, యూత్ ప్రెసిడెంట్ అచ్చుత్ రాజ్, పాఠశాల కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్, ప్రిన్సిపల్ టీవీ రాజశేఖర్, హెడ్మాస్టర్ జీఎస్ నరసింహులు, ఇంచార్జెస్ రవీంద్రబాబు, రాధ టీచర్స్ సురేష్, కృష్ణ, వాసుదేవరాజు, సరళమ్మ, రహిమాన్, ప్రసన్న , మహబూబ్బి, నాగలక్ష్మి,నీలవేణి,రజిని, రెడ్డమ్మ, దివ్య, నందిని మొదలగువారు పాల్గొన్నారు.



# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

– డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం పెట్టాలి – డిఈఓ సుబ్రమణ్యం



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** పదవ తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సుబ్రమణ్యం కోరారు. మంగళ వారం గున్నికుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పలు ప్రశ్నలువేసివిద్యార్థులశక్తి సామర్థ్యాలను పరిశీలిం చారు. కష్టమైన సబ్జెక్టులను ఇష్టంగా చదవాలని సూచించారు. ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ పదవ తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా అపార్ ఐడిని 100 శాతం పూర్తి చేయాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారం నిర్వహించాల న్నారు. పాఠశాలకు కంప్యూటర్లు వితరణగా ఇచ్చిన జనార్ధన రాజును, వెయ్యి లీటర్ల నీళ్ల ట్యాంకును వితరణగా ఇచ్చిన వెంకట్రామిరెడ్డి లనుడీఈఓఘనంగాసన్మానించారు.ఈకార్యక్ర మం లోపాఠశాలప్రధానోపాధ్యాయులు సిజికే రామ చంద్ర రాజు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు, డైట్ ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరవీరుల సంస్మరణ దినోత్సవం

○ కర్తవ్య నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు నివాళులు ○ పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి, ఎస్పీ భరోసా



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ఆధ్వర్యంలో మంగళవారం నాడు రాయచోటి పోలీసు పరేడ్ మైదానంలో పోలీసు అమర వీరులసంస్మరణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా, భావోద్వేగాల మధ్య నిర్వహించారు. దేశ సేవలో అమ రులైన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పుష్పగుచ్చాలతో అంజలి ఘటించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విశిష్ట అతిథిగా విచ్చేసి అమరవీరుల త్యాగాలను కొని యాడారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన సమాజం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ నా తరపున మరియు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. వారి సేవ వెలకట్టలేనిది. పోలీసులు తమ కుటుంబాలను వీడి, ప్రమాదాలను లెక్కచేయకుండా ప్రజల రక్షణకు నిలబడటం అసాధారణమైన ధైర్యం ఎస్పీ చెప్పినట్లుగా భయం ఉన్నప్పటికీ చర్య తీసుకోవడం పోలీసులకే సాధ్యం అన్నారు. వారి త్యాగాల పునాదులపైనే మన రాష్ట్రం మరియు దేశం శాంతిభద్రతలతో ఉందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలు ఒంటరి కాదు వారు చేసిన మహత్తర త్యాగానికి గుర్తింపుగా వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం ద్వారా వారి అవసరాలు తీర్చడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. యువతరం వారికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. మన పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేసేవారు మాత్రమే కాదు, వారు సమాజానికి రక్షకులు. ప్రతి పౌరుడు వారికి సంఘీభావం తెలపాలి, వారి సేవను గౌరవించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ ధైర్యం అంటే భయం లేకపోవడం కాదు, భయం ఉన్నప్పటికీ చర్య తీసుకోవడం ఆది పోలీస్ కి మాత్రమే సాధ్యం అన్నారు. ఈ రోజు మనం కర్తవ్య నిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులను గౌరవించడానికి సమావేశమయ్యాము. పోలీసు స్మృతి దినోత్సవం కేవలం తేదీ కాదు ఇది శాంతి యొక్క వెల మరియు ధైర్యం యొక్క మూల్యాన్ని గుర్తుచేసే పవిత్రమైన దినం అన్నారు. కోవిడ్-19 సమయంలో తనకంటే కర్తవ్యాన్ని ముందుంచి, మన పోలీసులు కనిపించని శత్రువుతో పోరాడారు. లాక్‌డౌన్‌ల సమయంలో ప్రజల భద్రతను నిర్ధారిస్తూ చాలామంది ప్రాణాలు కోల్పోయారు. వీరత్వం అనేకరూపాల్లో వస్తుందని వారు నిరూపించారు. 1959లో లఢాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్‌లో అసువులు బాసిన 10 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్ల త్యాగం నుంచే ఈ దినో త్సవం మొదలైంది. ప్రతి సంవత్సరం వారి వీరత్వాన్ని, వారివారసత్వాన్నిగుర్తుచేస్తుందన్నారు. ఒక సంవత్సరంలో దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు మరణించారు. వీరిలో మన రాష్ట్రానికి చెందిన 2 గురు సభ్యులు కూడా ఉన్నారన్నారు. ఈ సంవత్సరం అన్నమయ్య జిల్లాకి చెందిన 8 మంది పోలీసులు వివిధ కారణాలవల్ల ప్రాణాలు కోల్పోయారు. మన వీధులను, మన సరి హద్దులను రక్షిస్తూ పడిపోయిన వారి త్యాగం వృథా కాలేదు అది నిరోధించబడిన ప్రతి నేరంలో, రక్షించబడిన ప్రతి బాధితుడిలో జీవిస్తోందన్నారు. వారు గౌరవంతో సేవ చేశారు. వారు గౌరవంతో మరణించారు. వారు మన జ్ఞాపకాలలో ఎల్లప్పటికీ జీవిస్తారన్నారు.

అమరవీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత : అమరులైన పోలీసు కుటుంబ సభ్యులకు విశిష్ట అతిథి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.

అమరవీరుల కుటుంబాలకు ఎస్పీ ప్రత్యేక భరోసా సమావేశం : జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి విధి నిర్వహణలో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పోలీసు అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం అన్నారు. విధి నిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలే పోలీసు శాఖను ఉన్నత స్థానంలో నిలిపాయి. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), కుటుంబ స్థితి గతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వ్యక్తిగత సమస్యలైనా, ఇతర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని భరోసా ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి నాకు తెలియజేయాలని ఎస్పీ హామీ ఇచ్చారు. మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకొనేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకటాద్రి, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే, మదనపల్లి డీఎస్పీ మహేంద్ర, రాయచోటిడీఎస్పీకృష్ణమోహన్,ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డీఆర్వో మధుసూదన్ రావు, జిల్లాలోని సీఐలు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐలు, డీపీఓ సిబ్బంది, పోలీసు సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది, మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# శ్రీ హజరత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసుకు ఎంపీపీకి ఆహ్వానం



**నందలూరు మేజర్‌న్యూస్:** హజరత్ మగ్దూమ్ బాబా దర్గా ఉరుసు సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి ని గౌరవంగా ఆహ్వానించిన ఆస్థాన గురువులు హైదర్ సాహెబ్. ఈ నెల 30 వ తేదీన గంధం, 31వ తేదీన ఉరుసు కార్యక్రమం జరుగును అని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా మండలంలో ఉరుసు మహోత్సవం జరగడం గొప్ప విషయం అని అన్నారు. అన్ని మతాల వారు కలసి దర్గా ఎంతో గొప్పగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం మనఅనవాయితిగా ఉందని అన్నారు. ధార్మిక కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కలీముల్లా ఖాన్ పాల్గొన్నారు.

## విశ్రాంతి ఎంఈఓ రెడ్డి సుబ్రహ్మణ్యం కన్నుమూత



**పీలేరు మేజర్‌న్యూస్ :** విశ్రాంతి మండల విద్యాశాఖ అధికారి రెడ్డి సుబ్రహ్మణ్యం (82) సోమవారం సాయంత్రం కన్నుమూశారు. పీలేరుకు చెందిన ఇతను ఉపాధ్యాయునిగా వివిధ ప్రాంతాలలో పనిచేసే పదవి విరమణ సమయంలో పీలే మండలం విద్యాశాఖ అధికారిగా పనిచేసి పదవి విరమణ పొందారు. రెడ్డి సుబ్రహ్మణ్యం కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వందల సంఖ్యల్లో శిష్యులు ఉన్నత పదవుల్లో ఉన్నారు. మంగళవారం ఉదయం అంత్యక్రియలు జరిగాయి. పీలేరు మండల ఉపాధ్యాయుల సంఘం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పీలేరులో ప్రసిద్ధి చెందిన శశి ఆర్థోవైద్యశాల



**పీలేరు మేజర్‌న్యూస్ :**
పీలేరు పట్టణం లో తిరుపతి రోడ్డులో ఐదు సంవత్స రాలుగా ఉన్న శశి ఆర్థో వైద్యశాల చాలా ప్రసిద్ధి చెందిన పట్టణం లో ఆర్థో వైద్యశాలలు ఉన్నప్పటికీ రోగులు మాత్రం ఎక్కువమంది శశి ఆర్థో వైద్య శాలకు వస్తున్నారు. ఎందుకంటే ఎలాంటి ఆపరేషన్ లేకుండా మోకాళ్ళ నొప్పి , నడుము నొప్పి, భుజం నొప్పి, కీళ్లు నొప్పి, విరిగిన ఎముకలు వంటి వాటికిశాస్త్ర చికిత్సచేస్తున్నారు. డాక్టర్ శశిభూషణ్ రెడ్డి హస్తవాసి బాగుందని, నాణ్యమైన మందులు సరఫరా చేస్తున్నారు అని ,ఎల్లవేళలా అందుబాటులో ఉండడంతో రోగులు శశి ఆర్థవైద్యశాలకు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు.

## రైల్వేకోడూరు నిఖా మహోత్సవంలో బత్యాల

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆదివారం రాత్రి రైల్వేకోడూరు పట్టణంలోని మద్రాస్ రోడ్డు నందు ఉన్న తేజ కళ్యాణ మండపం నందు జరిగిన స్థానిక మండలం శెట్టిగుంట పంచాయతీ పెద్దపాడు తురకపల్లి గ్రామానికి చెందిన షేక్ ఖాసీం కుమార్తె నిఖా మహోత్సవంలో పాల్గొని నూర్ ఇచ్మి,నాసర్‌బాషఅనునూతన వధూవరులను శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమిపార్టీలనాయకులుకార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాజంపేట అన్నమయ్య ఫోటో ,వీడియో గ్రాఫర్స్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జ్యోతి సాయికుమార్

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేట అన్నమయ్య ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా మరియు స్టేట్లో లో ప్రత్యేకత స్థానం ఉంది. రాజంపేట అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు పెద్దలు సహాయ సహకారాలతో నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగా,రాజంపేట అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఎన్నికల పోటీల్లో అభ్యర్థులు పాల్గొనగా డిజిటల్ రమణ మరియు జ్యోతి సాయికుమార్ ఎన్నికల డిపాజిట్లు రుసుము చెల్లించి కొన్ని అనివార్య కారణాల వలన పోటీ చేసే అభ్యర్థి తప్పుకోవడం వలన రెండో అభ్యర్థి అయినటువంటి జ్యోతి సాయికుమార్ ను రాజంపేట అన్నమయ్య ఫోటో అండ్ వీడియో



గ్రాఫర్స్ సభ్యులు మరియు పెద్దలు అందరు సమక్షంలో జ్యోతి సాయికుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాజంపేట ఫోటో అండ్ వీడియోగ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల మరియు బంధు మిత్రులు స్నేహితులు ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన జ్యోతి సాయికుమార్ మాట్లాడుతూ రాజంపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పెద్దలు మరియు నా తోటి మిత్రులు మరియస్నేహితులందరికీపేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాజంపేట గత 40 సంవత్సరాలుగా రాజంపేట అన్నమయ్య ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేసి అసోసియేషన్ ముందు అడుగు నడిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు అధ్యక్షుడిగా నా వంతు శాయశక్తుల కృషి చేసి అసోసియేషన్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి అందరి అభిమానులు ఆశీస్సులు ముందుకు తీసుకెళ్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో కన్నుల పండుగలా దీపావళి సంబరాలు

**– చిన్నారులు,వృద్ధులలో వెల్లివిరిసిన ఆనందం – హాజరైన అగ్నిమాపక శాఖ అధికారి శివప్ప దంపతులు**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థలో దీపావళి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు మదనపల్లె అగ్నిమాపక శాఖ అధికారి శివప్ప ఆయన సతీమణి గౌతమిలో హాజరై వృద్ధులు చిన్నారులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా చిన్నారులకువృద్దులకు మిఠాయిలు, టపాకాయలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఫైర్ ఆఫీసర్ శివప్ప మాట్లాడుతూ వెలుగు సంస్థలో సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయన్నారు.దివ్యాంగులైన చిన్నారులు,వృద్ధుల నడుమ దీపావళి పర్వదినాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.ఇందులో భాగంగా సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మిలు శివప్ప ఆయన సతీమణి గౌతమిని శాలువాతో సత్కారించి,జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సిబ్బంది,వెలుగు వార్డెన్ స్వీటీ,చిన్నారులు,వృద్దులు పాల్గొన్నారు.



# కంపానియన్ షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్ అవార్డు అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :**
విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఘనంగా జరిగిన కంపానియన్ షిప్ కమ్యూనిటీ చేంజ్ మేకర్ అవార్డులు 2025 కార్యక్రమంలో మానవతా సామాజిక సేవ విభాగంలో సయ్యద్ మెహతాజ్ బేగం కు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది.సామాజిక సేవ పట్ల అంకితభావంతో మానవతా విలువలను జీవన విధానంగా మార్చుకొని ప్రజల సమస్యలను తనవిగా భావించి సేవా మార్గంలో నడుస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం ఈ అవార్డుల ఉద్దేశమని కంపానియన్ షిప్ బృందం పేర్కొంది. రాష్ట్రవ్యాప్తంగా వందలాది నామినీలలోంచి అర్హులను ఎంపిక చేయడం చాలా కష్టసాధ్యమైన ప్రక్రియగా ఉందని వారు వివరించారు.ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ సయ్యద్ మెహతాజ్ బేగం లోని సామాజిక స్పృహ, మానవతా దృక్పథం, ప్రజల పట్ల ఉన్న కరుణాభావం, సేవా నిబద్ధత ఆమెనునిజమైనమార్పు సృష్టికర్తగా నిల బెట్టాయిని అన్నారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడిన సయ్యద్ మెహతాజ్ బేగం ఈ అవార్డు నాకు గుర్తింపుతోపాటుమరింతబాధ్యతను గుర్తు చేస్తోందని ఆమె అన్నారు.మానవ సేవ అంటే మాటల్లో చెప్పదగినది కాదు, అది మనసులో పుట్టే అత్యంత కీలకమైన తపన. ప్రతి బాధితుడి చిరునవ్వే నా నిజమైన బహుమతి అని భావో ద్వేగంగా ఆమె అన్నారు. సయ్యద్ మెహతాజ్ బేగం సామాజికంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సహాయం చేస్తూ బాధితకుటుంబాలకు అండగా నిలుస్తూ మానవతా విలువలను విస్తరింపజేయడంలో ఆమె నిరంతర కృషిని కొనసాగిస్తున్నారు.సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ తన సేవలతో ఎంతోమందికి ప్రేరణగా మారిన సయ్యద్ మెహతాజ్ బేగంకు ఈ అవార్డు మరొక మైలురాయిగా నిలుస్తుంది. స్థానిక ప్రముఖులు సేవా సంస్థల ప్రతినిధులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. సమాజంలో మానవతా విలువలను పరిరక్షిస్తూ సేవా భావంతో ముందుకు సాగుతున్న సయ్యద్ మెహతాజ్ బేగం సేవలు చిరస్మరణీయంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.




# వైకోట అరుంధతి వాడకు మిరాయింపు వంకలను పునరుద్ధరించాలి : సిఐటియు డిమాండ్

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వై కోట అరుంధతివాడలో వర్షపు నీరు రోడ్ల పైన నిలబడిపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని గ్రామ నివాసులు ఆవేదన చెందుతున్నారు. అక్కడ చెరువు పైభాగం నుండి వచ్చేటటువంటి వర్షపు నీరంతాకూడా గ్రామంలోకి, ఇండ్లలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు . వర్షాలు ఎక్కువ అయ్యే కొద్దీ ఆ నీరంతా కూడా రోడ్ల పైన నిలబడిపోవడం వలన మూగ జీవాలు మేకలు ఆవులకు ఎంతో ఇక్కట్లకు గురౌతున్నారని అరుంధతివాడ గ్రామ నివాసులు



తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన మిరాయింపు వంకలను పునరుద్ధరించకపోతే రాబోయే రోజుల్లో అడవిలో పడుతున్న వర్షపు నీరు అంతా కూడా గ్రామంలోకి వచ్చి పడే అవకాశం, ప్రమాదం ఉందని ప్రభుత్వానికి, సంబంధిత ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని తెలుపు తున్నారు. ఈ విషయం గురించి తక్షణమే ప్రభుత్వం పంచాయతీ అధికారులు స్పందించాలని గ్రామానికి సంబంధించిన వంకలను పునరుద్ధరించాలని చెరువు పైభాగం నుండి వచ్చేటువంటి నీరు వంకల ద్వారా పోయేనట్లు చర్యలు తీసుకోవాలని ఓబులవారిపల్లి సిఐటియు మండలం కార్యదర్శి నాగిపోగు పెంచలయ్య డిమాండ్ చేశారు.

## మల్లయ్య కొండకు పోటెత్తిన భక్తులు..



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె కు సమీపంలోని మల్లయ్య కొండకు సోమవారం దీపావళి పండుగ సందర్భంగా వేలాదిగా భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం 6 గంటల నుండి తంబళ్లపల్లె నియోజకవర్గంతో పాటు మదనపల్లె, అన్నమయ్య జిల్లా సరిహద్దు మరియు కర్ణాటక రాష్ట్రం నుండి పెద్ద ఎత్తున భక్తులు మల్లయ్య కొండ మహా శివుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండ కిట్ట ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించారు. భక్తులకు క్యూలైన్ సౌకర్యం, అన్నదానం ఏర్పాటు చేశారు. మదనపల్లి వన్ డిపో ఆర్టీసీ మేనేజర్ కొండపైకి ఆర్టీసీ సర్వీసులు నడపగా వందలాదిగా ప్రైవేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో స్వామివారిని దర్శించుకున్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలో సోమవారం నరక చతుర్థి, దీపావళి పండుగ వేడుకలు స్థానిక ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి ఇంటి ఆవరణలో దీపాలంకరణలు చేశారు. ఇంటిళ్లపాది ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ప్రసాదాలు, పలు రకాల పిండి వంటలు వండుకుని స్వామివారికి నైవేద్యం ఉంచారు. చిన్నారులు మతాబులు, చిచ్చు బుట్లు, టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. పండుగ సందర్భంగా రామాలయం, శివాలయం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేళ విద్యార్థులకు పోటీలు

– ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు అంతర్జాతీయ బాలికా దినోత్సవాని పరష్కరించుకొని మంగళవారం మదవపల్లి మండలం,బసినికొండ పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏసీడీపీఓ డాక్టర్ ఎం.సునీత డీటీయమ్ సునీల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నవయస్సులో పెళ్లిళ్లు జరగడం పిల్ల జరిగే అనర్థాలు,వ్యక్తిగత పరిశుభ్రత గురించి పోషకాహారం గురించి, లింగవివక్షత గురించి,గురించి అవగాహన కల్పించారు. అనంతరం 8,9,10వ తరగతి పిల్లలకు వ్యాసరచన వక్తృత్వపు పోటీలు నిర్వహించడం జరిగింది. చదువుపైనపిల్లలకు పోటీ పరీక్షలు నిర్వహించి అందుతో గెలుపొందిన వారికి మొదటి,ద్వితీయ,తృతీయ స్థానాలలో నిలిచిన వారి బహుమతులు ప్రదానం చేశారు. ఇందులోమొదటిబహుమతిరంజిత్,రెండవ బాహుమతి శిరీష,మూడవ బహుమతికీర్తనలుగెలుచుకున్నారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ ఎం. శ్రీనివాసులు,ఏసీడీపీఓ డాక్టర్ఎం.సునీత,సూపర్వైజర్ కళావతమ్మ, మహిళా పోలీస్ కె. రాణి,వెల్ఫేర్అసిస్టెంట్కె. లక్ష్మి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి యువతకు లోకేష్ కొణిదెల దీపావళి కానుక

– మిఠాయిలు,క్రాకర్స్ అందజేసిన యువనేత




**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం యువనేత, ఎన్ఆర్ఐ కొణిదెల లోకేష్ నాయుడు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ముదివేడులోని తెలుగుదేశం యువతకు క్రాకర్స్ మరియు స్వీట్ బాక్స్ కానుకగా అందించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. వీటిని తెలుగు యువత నాయకుడు అయూబ్ బాషా అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ కొణిదెల సమాజ సేవా కార్యక్రమాలు,తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో తనదైన పాత్ర పోషిస్తున్నారన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్స్,నిరుపేదలకు ఆర్థిక సాయం,ఆలయాల అభివృద్ధి,ఆలయాల పునర్నిర్మాణానికి విరాళాలు అందించడం తదితర కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ వద్ద ప్రశంసలు అందుకుంటున్నారని కొనియాడారు. అనునిత్యం తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు సంక్షేమానికి పరితపించే లోకేష్ కొణిదెల భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ వేళ క్రాకర్స్,మిఠాయిలు అందజేసిన కొణిదెల లోకేష్ నాయుడుకి తెలుగుదేశం యువత కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




**నందలూరు మేజర్‌న్యూస్:** మంగళవారం ఉదయం మండలం లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మాజీ ఐపిఎస్ అధికారి ఉమేష్ చంద్ర చిత్ర పట్టానికి పూలమాల నివాళి అర్పించారు. అమరవీరుల అయిన పోలీస్ లకు నివాళులర్పించారు. ఉద్యోగంలో త ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసిన అమర వీరులకు, వారి కుటుంబ సభ్యులను మనన చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎస. ఐ. లక్ష్మి దేవి, హెడ్ కానిస్టేబుల్ రాజ గోపాల్, కానిస్టేబుల్ లు ఉపేంద్ర, శ్రీను, మహేష్, దిలీప్ రామాంజి , హెూంగార్డు లు రవీంద్ర, మేరీ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలో.భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు నదులు దగ్గరికి ఎవరు వెళ్లవద్దని ఒంటిమిట్ట సి ఐ బాబు ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు వృక్షాలు, పాత భవనాల ప్రక్కన ఎవరు కూర్చోవద్దని పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు..పెన్నా నది సరిహద్దుల ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలని సి ఐ బాబు సూచించారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

మొక్కలు నాటేందుకు అనువైన దివర్షాకాలం - ఎంఈఓ ఈశ్వరయ్య

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అన్న నినాదంతో వర్షాలు పడుతున్నాయి మొక్కలను విస్తారంగా నాటుదాం మన పరిసర ప్రాంతాలను కాలుష్య కోరల నుండి మనలను మనం కాపాడుకుందాం అనే నినాదంతో చిట్వేలికి చెందిన సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్, సామాజిక కార్యకర్తలతో కలిసి ఎంఈఓ కార్యాలయ ఆవరణలో మంగళవారం, చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి చెట్లు నాటేందుకు అనువైన వాతావరణం నెలకొందని మొక్కలు నాటే బాధ్యత మన అందరిదీ అని గుర్తు చేశారు. చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ చెట్లు నాటే కార్యక్రమానికి ఎంతగానో కృషి చేస్తుందని గాడి ఇంతియాజ్ అహ్మద్, తెలియ చేశారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మొక్కలు నాటకానికి అనువైన కాలం వచ్చిందని ఇలాంటి కాలంలో చెట్లు నాటడం వల్ల నాటిన చెట్టు చనిపోకుండా కాపాడుకోవచ్చు అన్నారు. చెట్లు నాటడం వలన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని కాలుష్య కోరల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అని ఆరోగ్యకరమైన గాలి నిచ్చేది ఒక చెట్టు మాత్రమేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో షేక్‌షబ్బీర్ భాష, అఫాక్ మౌలానా, సి ఆర్ పి చంద్ర, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పెంచలయ్య,పాల్గొన్నారు.

## రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రెడ్డి



**కేవిపల్లి మేజర్ న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లే ముందు హైదరాబాదులోని తన స్వగృహంలో ఏపీఎండీసీ మాజీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆయనను కలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి ఎంపీ మిథున్ రెడ్డిని శాలువాతో సత్కరించి, విదేశీ పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మిథున్ రెడ్డి అక్టోబర్ 24 నుండి నవంబర్ 4 వరకు అమెరికా న్యూయార్క్ నగరంలో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారతదేశ ప్రతినిధిగా ఎంపీ హెూదాలోపాల్గొననున్నారు. అంతర్జాతీయవేదికపైదేశ ప్రతినిధిగా పాల్గొనడం పట్ల ఆయన స్నేహితులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోహరీష్ రెడ్డితో పాటు మల్లికార్జున రెడ్డి, ద్వారకనాథ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. మిథున్ రెడ్డి పర్యటన విజయవంతంగా పూర్తవ్వాలని, రాజంపేట ప్రజలకు గర్వకారణంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

## నీటితో కళకళలాడుతున్నా పెద్దేరు ప్రాజెక్ట్...

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లె మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేరు ప్రాజెక్టుతో పాటు మండలంలోని పలు చెరువులు మొరవలు పోయి పెద్దేరు ప్రాజెక్ట్ కు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేరు ప్రాజెక్టుతో పాటు మండలంలోని పలు చెరువులు మొరవలు పోయి నీటితో కళకళలాడు తున్నాయి. పెద్దేరు ప్రాజెక్టు మొరువ చూడటానికి మంగళవారం మదనపల్లె, కదిరి నియోజకవర్గాల పరిధిలోని వందలాదిమంది పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పెద్దేరు మొరవ తో పాటు పార్కులలో సందడి చేసి ఆస్వాదిస్తున్నారు. మండలంలోని పలు చెరువులకు నీరు చేరడంతో రబీ వరి పంట సాగు కోసం రైతులు సమాయత్తమవుతు న్నారు. పెద్దేరు ప్రాజెక్టు మొరువ చూడటానికి మంగళవారం మదనపల్లె, కదిరి నియోజకవర్గాల పరిధిలోని వందలాదిమంది పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పెద్దేరు మొరవ తో పాటు పార్కులలో సందడి చేసి ఆస్వాదిస్తున్నారు. మండలంలోని పలు చెరువులకు నీరు చేరడంతో రబీ వరి పంట సాగు కోసం రైతులు సమాయత్తమవుతున్నారు.



# ప్రజా అభిమానం మధ్య చమర్తి జన్మదినం







- రాజంపేటలో జగన్మోహన్ రాజుకు వెల్లువెత్తిన జననీరాజనం
- ఊరు వాడ గ్రామ, గ్రామాల్లో అట్టహాసంగా జగన్మోహన్ రాజు జన్మదిన వేడుకలు
- రాజంపేట రాజకీయాల్లో ఆయన ఒక పెను సంచలనం
- రాజంపేట టిడిపిలో మొట్టమొదటిసారి స్త్రీలకు సముచిత స్థానం కల్పించిన ధీరోదాత్తుడు
- నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ ఆశీర్వాదాలు
- ఊరూవాడా సంబరాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు 54వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా అట్టహాసంగా తెలుసు తమ్ముళ్లు నిర్వహించారు. చంద్రబాబు ఆశీర్వాదంతో, రాజంపేట నియోజకవర్గంలో పసుపు పతాకం ఎగర వేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న నాయకుడికి జన్మదిన సందర్భంగా అభిమానాన్ని చేసుకునే అవకాశం కలగడంతో నియోజవర్గం లోని ఆరు మండలాలు,రాజంపేట టౌన్‌లో వేడుకలు మిన్నంటాయి. రాజంపేట భవిష్యత్తు మార్చేందుకు,టీడీపీ జెండా మళ్లీ ఎగర వేసేందుకు సరైన నాయకుడు అని తెలుగు తమ్ముళ్లు పుట్టిన రోజు సాక్షిగా తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాజంపేట ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఘనస్వాగతం పలికి భారీ కేక్ ను కట్ చేశారు. ఆర్అండ్‌బిగెస్ట్‌హౌస్ నందు వేద మంత్రోత్సవాల మధ్య చమర్తి పుట్టినరోజు వేడుక సందర్భంగా 54 వ వసంతంలోకి అడుగెడుతున్న శుభ సందర్భంగా రాజంపేట తెలుగు తమ్ముళ్లతో కలసి 54 కేజీల భారీ కేక్ కట్ చేసి చమర్తి జన్మదినవేడుకలనునిర్వహించారు. చమర్తి జన్మది నంసందర్భంగారాజంపేటనియోజకవర్గం పసుపు మయం చేసి, ఆ సింహాసనం పై నువ్వు అధిష్టించే రోజు కోసం ఎదురుచూస్తూ ఉంటా మని, రాజంపేట తెలుగు తమ్ముడు ఒక్క తాటి పైకి వచ్చి జన్మదిన వేడుకల సాక్షిగా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ కి భరోసా ఇచ్చారు.





# చరిత్ర కలిగిన ప్రభుత్వ కళాశాల పక్కా భావణాల నిర్మాణం జరిగేనా..?




- దశాబ్దాల చరిత్ర కలిగిన కళాశాల
- నేటికీ పక్కా బిల్డింగ్ లేక ఒంటి పూట చదువులు సాగింపు
- నియోజక వర్గం శాసించే నాయకులు ఉన్న నిరూపయోగమే.?
- మండల ప్రభుత్వ కళాశాలపై చిన్న చూపే..
- మండలం అంటే చదువుల పూటిన్నిల్లుగా పేరు
- ఎంతో మంది ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లనుతయారు చేసిన ఊరు
- రాష్ట్ర స్థాయి అధికారులకు నిలయం అయిన మండలం
- అలాంటి కళాశాల నేడు శిధిలావ్యవస్థకి చేరుకుంది
- నాయకులు ఉన్న కళాశాల అభివృద్ధి ఆమడదూరంలో..

**నందలూరు మేజర్‌న్యూస్:** నందలూరు మండలం అంటే విద్యా పరంగా జిల్లా స్థాయిలోనే కాదు, రాష్ట్ర స్థాయిలో ఎంతో పేరు కల్గిన మండలం. ఎంతో మంది మంది ఐఎ ఎస్ లు, ఐపిఎస్ లను తయారు చేసిన ఊరు. దశాబ్దాల చరిత్ర కలిగిన ప్రభుత్వ కళాశాల నేడు పాడు పడిన భవనాలలో కొనసాగిస్తున్నారు. 1982 సంవత్సరం లో ప్రారంభం అయిన కళాశాల



స్థానిక ప్రభుత్వ పాఠశాల లోని ఒక పూట చదువులు బడి గా ఉంది. నాటి నుండి నేటి వరకు ఈ కళాశాల గురించి పట్టించు కొన్న నాయకుడు లేరంటే అతిశయోక్తి కాదు.. రాజంపేట నియోజక వర్గం అయిన నందలూరు మండలం నకు చెందిన వారు శాసన సభ్యులు గా అన్నారు , అన్ని లిఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉందిలి మండల వాసుల పని , ఎంతో మంది ఐ ఎ ఎస్ లు, ఐ పి ఎస్ లను తయారు చేసిన పాఠశాల మరియు కళాశాల నేడు పూర్తి శిధిలావ్యవస్థ కి చేరుకుంది. సుమారు 40 సంవత్సరాల నుండి ఎంతో మందిని అధికారులుగా, రాజకీయ నాయకులుగా తయారు చేసిన ఈ కళాశాల కు పక్కా భవనాలు లేకపోవడం గమనార్హం, ఎన్ని ప్రభుత్వాలు మారుని ఏటువంటి ముందడుగు పడకపోవడం విశేషం. ప్రభుత్వ భూములు ఉన్న , ప్రభుత్వ నిధులు ఉన్న మరి ఎందుకో కళాశాల నిర్మాణం చేయడానికి అవకాశం కుదరడం లేదో అర్థం కానీ పరిస్థితి..? ప్రస్తుతం ఉన్న భవనాలు ఎప్పుడు కూలిపోతయో తెలియని పరిస్థితి. ఇంత జరుగుతున్నా విద్యా శాఖ అధికారులు కానీ, నాయకులు కానీ విద్యార్థుల విషయంలో చిన్న చూపు చూపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇప్పటి వరకూ ఈ కళాశాల గురించి ఏ అధికారి కూడా వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవంటే అతిశయోక్తి కాదు. మండలం నుండి ఇప్పటి వరకూ రాజంపేట నియోజక వర్గంలో శాసన సభ్యులుగా గెలిచినవారు మండలం కు చెందిన వారు కావడం మరో విశేషం.. ఇన్ని ఉన్న మండల విద్యార్థులు కోసం కళాశాల నిర్మాణం చేయడంలో అందరూ విఫలం అయ్యారు అని చెప్పవచ్చు. ఇప్పకైన ప్రభుత్వ కళాశాల పక్కా భవనాలు కట్టడానికి అధికారులు, నాయకులు స్పందిస్తారో లేక మనకెందుకులే అని గాలికి వదులేస్తారో చూడాలి.

# జాతీయ రహదారిని కప్పేస్తున్న కంపచెట్లు

- పట్టించుకోని అధికారులు - ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కర్నూలు చిత్తూరు జాతీయ రహదారిని కంపచెట్లు కప్పేస్తున్నాయిరోడ్డుఇరువైపులా కంపచెట్లు పిచ్చి మొక్కలు రోడ్డుపైకి రావడం తో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు రహదారి బాగోగులు చూడాల్సినసంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో చెట్లు రహదారిని కప్పేస్తున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు రాయచోటి నుంచి కలకడ వరకు రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు దారుణంగా పెరిగిపోయాయి దీంతో మలుపుల వద్ద చెట్లు కప్పేయడంతో ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రతి సంవత్సరం ఎన్నో అధికారులు రోడ్డు ఇరువైపులా ఉన్న గడ్డి పిచ్చి మొక్కలను తొల గించేందుకుటెండర్లనువేసివాటినితొలగించేవారు ఈ సంవత్సరం వాటి గురించిసంబంధితఅధికారులు పట్టించుకోక పోవడంతో రహదారిని కప్పేస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు.



# పోలీస్ అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించిన పోలీస్ సిబ్బంది



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్లో అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో ఉమేష్ చంద్ర చిత్రపటానికి నివాళులు ఘటిస్తుండగా వెళ్లి పోలీస్ సిబ్బంది తోటి వారికి సానుభూతి తెలియజేస్తూ మరియు నివాళులు అర్పించడం జరిగింది .సమాజంలో పోలీసుల సేవ కృషి ప్రజాసేవలో ప్రశంసనీయం ఈ సందర్భంగా అనంతరాజుపేట ఎంపీటీసీ సభ్యులు బండారు మల్లికార్జున, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ , ఉమామహేశ్వరరావు ,బాబు కానిస్టేబుల్ రాజేంద్ర స్వామి లతో ఉమేష్ చంద్ర కి నివాళులు అర్పించడం జరిగింది.

# బాధితులకు సీఎం ఫండ్ చెక్కులు పంపిణీ

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ లు బిజెపి పార్టీ ఆఫీస్ ముందు 1 లక్ష 3000 రూపాయల సీఎం రిలీఫ్ అండ్ చెక్కును సుండుపల్లి మండలం చిన్న గొల్లపల్లి గ్రామపంచాయతీ పెద్ద గొల్లపల్లికి చెందిన స్వామినేని తిమ్మయ్య అనారోగ్యముతో మరణించముడంతో అతని కుమారడు సురేష్ కి సీఎం రిలీఫ్ అండ్ చెక్కని అందరూ వేశారు. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ రావడానికికృషిచేసినబిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకి,జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్‌కి, సుండుపల్లి మండల బిజెపి అధ్యక్షుడు రమణ గౌడ్‌కి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శు లు కృష్ణ యాదవ్, నరేంద్ర ఉపాధ్యక్షురాలు సునీత, నారాయణ వర్మ, ప్రభావతమ్మ, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

